నత్తనడకన వంతెన పనులు

- ఏడాది గడిచినా పిల్లర్ల దశలోనే వంతెన పనులు
- ఇబ్బందుల్లో గ్రామస్తులు, పట్టించుకోని అధికారులు


తాత్కాలికంగా వేసిన అప్రోచ్ రోడ్డు


గడ్కోల్‌లో పిల్లర్ల వరకే పూర్తయిన వంతెన

సిరికొండ: మండలంలోని గడ్కోల్ సమీపంలో ఉన్న కప్పలవాగుపై నలభై ఏళ్ల క్రితం నిర్మించిన పాత వంతెన శిథిలావస్థకు చేరింది. గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టింది. వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా రూ. 12 కోట్లు నిధులు మంజూరయ్యాయి. గతేడాది జనవరి 19న ఎమ్మెల్యే భూపతిరెడ్డి వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ పాత వంతెనను తొలగించారు. దాని స్థానంలో కొత్త వంతెన నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభమై ఏడాది గడిచినా పనులు పునాదుల దశ దాటడం లేదు. వరదల ప్రవాహానికి గత జూలైలో పనులను నిలిపి వేశారు.

బిల్లులు రాలేదని పనులను నిలిపి వేసిన కాంట్రాక్టర్ ఎట్టకేలకు ఇరవై రోజుల క్రితం వంతెన నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులను ప్రారంభించినా నెమ్మదిగా సాగుతున్నాయి. అసంపూర్తిగా ఉన్న పిల్లర్ల నిర్మాణ పనులను నెమ్మదిగా చేస్తున్నారు. గడ్కోల్ గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు జిల్లా కేంద్రం వైపు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి. వర్షాకాలంలో వాగు ప్రవాహానికి తాత్కాలికంగా వేసిన అప్రోచ్ రోడ్డు కొట్టుకు పోతుండటంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఆర్టీసీ బస్సులు సిరికొండ మీదుగా తిరిగి వస్తుండటంతో దూరం ఎక్కువ కావడం వల్ల ఆర్టీసీ వారు టికెట్ రేట్లను పెంచి వసూలు చేస్తున్నారు. వాగు అవతల గడ్కోల్ గ్రామానికి చెందిన చాలా మంది రైతులవి వందలాది ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. వర్షాకాలంలో వరద ప్రవాహానికి తాత్కాలికంగా వేసిన అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో పొలాలకు వెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వంతెన పనులు అసంపూర్తిగా ఉండటంతో అర కిలోమీటర్ దూరంలో ఉన్న పొలానికి వెళ్లడానికి ఎనిమిది కిలో మీటర్ల చుట్టూ తిరిగి వెళ్లారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత వంతెన పక్కన నిర్మించిన చెక్ డ్యాం పైనుంచి ప్రమాదకరంగా ప్రయాణించారు. గ్రామస్తులు చెక్ డ్యాం పై నుంచి వెళ్లినప్పుడు అదుపుతప్పి వాగులో పడి పలువురికి కాళ్లు చేతులు విరిగిన ఘటనలు ఉన్నాయి. వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కష్టాలు తప్పేలా లేవు



కప్పలవాగుపై నిర్మిస్తున్న వంతెన పూర్తి కాకపోవడంతో పొలాల వద్దకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాం. వానకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు పొలాల వద్దకు వెళ్లాలంటే ఏడు కిలోమీటర్ల చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. పనులు నెమ్మదిగా సాగుతుండటంతో ఈ ఏడాది కూడా వర్షాకాలంలో కష్టాలు తప్పేటట్లు లేవు. – నర్సారెడ్డి, రైతు, గడ్కోల్

పనులను వేగవంతం చేయాలి



కప్పలవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులు మందకొడిగా సాగుతున్నాయి. వానకాలంలో వాగు పారి తాత్కాలికంగా వేసిన అప్రోచ్ రోడ్డు కొట్టుకు పోతుండటంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోతున్నాయి. వేరే గ్రామాలకు వెళ్లాలంటే సిరికొండ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.
– రవీందర్‌గౌడ్, గ్రామస్తుడు, గడ్కోల్

క్లుప్తంగా

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి


సదస్సులో మాట్లాడుతున్న సీఐ భిక్షపతి

ధర్పల్లి: యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సీఐ భిక్షపతి సూచించారు. ధర్పల్లి మండలం సీతాయిపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి సీఐ హాజరై మాట్లాడారు. యువత చదువుపై దృష్టిసారించి ఉన్నతస్థానాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కుమారస్వామి, రవీందర్ రెడ్డి,రామచందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సరైన పోషకాహారం తీసుకోవాలి


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్


డిచ్‌పల్లి: గర్భిణులు సరైన పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి సూచించారు. డిచ్‌పల్లి మండలం ముల్లంగి(ఐ)లో గురువారం పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తహీనతపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలనే విషయమై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. పుట్టిన తర్వాత 6 నెలల వరకు పిల్లలకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె సరిత, కె సువర్ణ, ఏఎన్‌ఎం మౌనిక, ఆశావర్కర్ శ్రావణి, సుమలత, ఐకేపీ వీవో శ్రీలత, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు అభినందనీయం


ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో వైస్ ప్రిన్సిపాల్

మోపాల్: ప్రత్యేక శిబిరంలో భాగంగా వారం రోజుల పాటు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గ్రామస్తులకు సేవలు అందించడం అభినందనీయమని గిరిరాజ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం పేర్కొన్నారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం–5 ప్రోగ్రాం ఆఫీసర్ దస్తప్ప ఆధ్వర్యంలో మోపాల్ మండలకేంద్రంలో వారం రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరం గురువారంతో ముగిసింది. వలంటీర్ల సేవలను గ్రామకార్యదర్శి శ్రీనివాస్, హైస్కూల్ హెచ్‌ఎం గణేశ్, వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, దండు స్వామి అభినందించారు. అనంతరం వలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు టీకాలు అందిస్తాం



నిజామాబాద్‌నాగారం: జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాలు వేస్తామని జిల్లా వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. గురువారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో తన చాంబర్‌లో రాజశ్రీని జిల్లా హజ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. యాత్రికులకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి అశోక్, హజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి


రాజారెడ్డిని సన్మానిస్తున్న సీపీ సాయిచైతన్య

ఖలీల్‌వాడి: నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని సీపీ సాయిచైతన్య గురువారం అన్నారు. నవీపేట్, మోపాల్, నిజామాబాద్ రూరల్ పీఎస్ పరిధిలోని కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజారెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి వసంత్, ఏపీపీవో బి రాజేశ్ గౌడ్, సీఐలు సతీశ్, సురేశ్, బాల్‌రెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కె నవీన్ కుమార్, ఎ కిరణ్, ఎం శ్యామ్‌రావులను సీపీ అభినందించారు. కార్యక్రమంలో డీసీపీలు సాయి కిరణ్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


బోర్గాం(పి)లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

మోపాల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎస్‌డీసీసీబీ వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం నగరశివారులోని బోర్గాం(పి), తాడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల ఆర్థికాభివృద్ధి కోసమే ప్రభుత్వం సన్నధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తోందని పేర్కొన్నారు. దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించి, ట్యాబ్ ఎంట్రీ చేసిన రెండు రోజుల్లో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తహసీల్దార్ రామేశ్వర్, క్లస్టర్ అధికారి శ్రీనివాస్, సీఈవో కృష్ణ, రైతులు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు సూర్యారెడ్డి, చిట్టి సాయిరెడ్డి, మహేందర్‌రెడ్డి, గంగదాస్, గుత్ప రఘు, రాజారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సాయిబాబా, అశోక్, మోహన్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై భారం


మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ధర్పల్లి: వంట గ్యాస్, చమూరు ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడంతో సామాన్య ప్రజల పై భారం పడుతోందని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకుడు రమేశ్ అన్నారు. గురువారం ధర్పల్లి మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో పెరిగిన ధరలను నిరసిస్తూ ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమ, దామోదర్, పుష్పలత, స్వరూప, లక్ష్మి, రజిత, సులోచన, జమున, రూప తదితరులు పాల్గొన్నారు.

పెట్రో ధరల పెంపుపై సీపీఎం ఆందోళన

నిజామాబాద్ సిటీ: పెంచిన పెట్రో ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గురువారం జిల్లాకేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద ఆటోలకు తాళ్లు కట్టి లాగి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నూర్జహాన్, రాములు, ముజీబ్, కిషన్, పరశురాం, సురేందర్, సాయిలు, సయ్యద్ రఫీ ఉద్దీన్, అశ్వక్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

నిజామాబాద్ రూరల్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని సీపీ సాయిచైతన్య అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఐఎన్‌టీఎస్‌వో పరీక్షలో ఉత్తీర్ణత సాధించగా సీపీ తన కార్యాలయంలో గురువారం వారిని అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం సతీశ్‌రెడ్డి, ఏసీవో మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్ లత, డీన్ సుంకరి రాజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరికొండ: జాతీయస్థాయి అబాకస్ వేదిక్ మ్యాస్ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను సీపీ సాయి చైతన్య అభినందించారు. విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జాతీయ వేదిక్ మ్యాస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గురువారం సీపీని జిల్లా కేంద్రంలో కలిశారు. కార్యక్రమంలో నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న సీపీ

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే పారిశుధ్య కార్మికులు విధుల్లో నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ దిలీప్‌కుమార్ హెచ్చరించారు. గురువారం బల్దియాలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఉదయం 5 గంటలకు సర్కిల్–3లో పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. విధులకు హాజరుకాని వారి వివరాలను సేకరించారు. డ్యూటీకి రాకున్నా హాజరువేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో అన్ని సర్కిల్ కార్యాలయాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనుమతి లేకుండా గైర్హాజరైన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జవాన్లు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. కమిషనర్ వెంట ఏఎంసీ జయకుమార్, శానిటరీ సూపర్‌వైజర్ సాజిద్ అలీ తదితరులు ఉన్నారు.

పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



సుభాష్‌నగర్: నగరంలోని గంగస్థాన్ ఫేస్–2లో ఉన్న లిటిల్ చాంప్స్ ప్లే స్కూల్‌లో గురువారం పేరెంట్స్, టీచర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 2024–25 విద్యాసంవత్సరంలో పిల్లల ప్రతిభాపాటవాలను సమీక్షించారు. ప్లే స్కూల్‌లో ప్రీ నర్సరీ నుంచి యూకేజీ వరకు చదువుతున్న పిల్లల చదువుపై స్కూల్ యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధ, విద్యా ప్రణాళికలను వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధురి సముద్రాల, స్రవంతి, జాగృతి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి)లో పాఠశాల స్థలాన్ని కాపాడాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మోపాల్ తహసీల్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, బండమీది నర్సయ్య, ప్రిన్స్, హుస్సేన్, సాయికిరణ్, నాందేవ్, రాహుల్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం నాయకుల ఆందోళన

నిజామాబాద్ అర్బన్: నాగారంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులను చితకబాదిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎంఐఎం నాయకులు బుధవారం ఆందోళన చేపట్టారు. ఎంఐఎం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

అక్రమ వ్యాపారులపై కమిషన్‌లో ఫిర్యాదు చేయాలి


మాట్లాడుతున్న సాంబరాజు చక్రపాణి..

సుభాష్‌నగర్: వినియోగదారులు అక్రమ వ్యాపారులపై కమిషన్‌లో ఫిర్యాదు చేయాలని, మోసపోయిన వారికి నష్టపరిహారం ఇప్పించడమే ప్రధాన లక్ష్యంగా కమిషన్ విధులు నిర్వహిస్తుందని వినియోగదారుల మండలి జాతీయ ప్రధానకార్యదర్శి సాంబరాజు చక్రపాణి పేర్కొన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో వినియోగదారుల చైతన్య సదస్సు రెండ్రోజులపాటు నిర్వహించారు. రెండోరోజు ముఖ్యఅతిథిగా హాజరైన చక్రపాణి మాట్లాడుతూ.. బహిరంగ మార్కెట్‌లో వినియోగదారులు అనునిత్యం కొనుగోలు చేస్తున్న 254 రకాల వస్తువులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరి చేసిందన్నారు. వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ 33 జిల్లాల్లో జిల్లా స్థాయి బీఐఎస్ స్టాండర్డ్స్ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి జిల్లాకు అధ్యక్షుడు, కార్యదర్శులు, 15 సభ్యులుగా ఉంటారన్నారు. వీరంతా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యతా ప్రమాణాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తారని పేర్కొన్నారు. సదస్సులో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్‌కుమార్, సందు ప్రవీణ్, వీఎస్ వర్మ, యాటకర్ల దేవేష్, మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, లక్ష్మి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

అమృత్–2 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమృత్–2 పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అధికారులకు సూచించారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్–2 కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరైన రూ.162 కోట్ల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, రూ.217 కోట్ల నిధులతో వాటర్ సప్లయ్ పనులు చేపట్టారన్నారు. ఈ పనులపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నగరవాసులకు మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈఈ తిరుపతి, డీఈ నగేష్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు యువరాజ్, ఏఈ వీణ వాణి, సుకుమార్, సాయిచంద్, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారత వారోత్సవాలు ప్రారంభం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి

సుభాష్‌నగర్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలోని అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ప్రాంతీయ సమన్వయకేంద్రంలో గురువారం సామాజిక సాధికారత వారోత్సవాలను ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దూర విద్య అభ్యసిస్తున్న ఆర్‌సీసీ పరిధిలోని 8 కేంద్రాల్లో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నామని ప్రాంతీయ సమన్వయకర్త రంజిత తెలిపారు. అందులో భాగంగా భారత రాజ్యాంగం–సామాజిక న్యాయం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంగాధర్, వినయకుమార్, రామస్వామి, దండు స్వామి, ఉదయ భాస్కర్, రాహుల్, రాధ, బింధు, ప్రేమ్‌సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని పలు చోట్ల మెప్మా ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని మాణిక్‌బండార్, ముబారక్‌నగర్, దుబ్బల్లోని మహిళా గ్రూపు సభ్యులు ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీఆర్‌వో చిదుర రమేశ్ గుప్తా మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది శోభ, సరిత, అర్చన, శోభ మాగుంటి, ఊర్మిళ, నిజామాబాద్ టీఎల్‌ఎఫ్, సభ్యులు పాల్గొన్నారు.

ఆలయంలో హోమం

నిజామాబాద్ రూరల్: నగరంలోని కంఠేశ్వర్ ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న వేణుగోపాల స్వామి ఆలయంలో హోమం చేపట్టారు. సుదర్శన పునప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

కొండగట్టుకు పాదయాత్ర

సిరికొండ: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టుకు రావుట్ల గ్రామానికి చెందిన హనుమాన్ దీక్షాపరులు కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లారు. గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు పాదయాత్రను ప్రారంభించారు. హనుమాన్ జయంతి రోజు కొండగట్టుకు చేరుకుంటామని వారు తెలిపారు. సతీశ్, శ్రీనివాస్, గంగాదాసు తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	92,200	వెండి(కిలో)	97,500
22 క్యారెట్స్	85,100	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	12	24
కాకరకాయ	50	90	గోబిపువ్వు	40	60
వంకాయ	12	24	బీట్‌రూట్	20	40
పాలకూర	25	50	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 జాక్(తెలుగు)-10.45, 1.30, 4.20, 7.20, 10.20
- స్క్రీన్-2 గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-1.40, 10.20
- ఫలక్‌నుమా దాస్(తెలుగు)-4.30
- అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి(తెలుగు)-7.30
- స్క్రీన్-3 జాట్(హిందీ)-11.00, 1.40, 7.30
- అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి -4.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-10.40, 1.35, 7.15, 10.10
- మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-4.30
- స్క్రీన్-2 జాక్(తెలుగు)-10.20, 1.15, 4.10, 7.05, 10.00
- స్క్రీన్-3 జాట్(తెలుగు)-10.00, 1.10, 4.20, 7.30, 10.40
- స్క్రీన్-4 అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి -10.05, 1.10, 4.15, 10.25
- ఫలక్‌నుమా దాస్(తెలుగు)-7.15

లలితామహల్ జాక్ (తెలుగు)
దేవి గుడ్ బ్యాడ్ అగ్లీ (తెలుగు)
నటరాజ్ జాట్(హిందీ), **విజయ్** మ్యాడ్ స్క్వేర్

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి పరామర్శ

జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్ మాజీ ఉపసర్పంచ్ సురేశ్ ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుడి అన్న సాయన్నతో పాటు కుటుంబ సభ్యులను ధర్పల్లి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట నట్ట భోజన్న, దీకొండ హరిత శ్రీనివాస్, ఆర్ గంగాధర్, మాదరి, దేవరాజ్, సురేశ్, అల్లూరి మైపాల్, బుల్లెట్ అక్బర్, బాబయ్య తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గాన్ని నగరంలోని సందీప్‌గార్డెన్‌లో గురువారం ఎన్నుకున్నారు. రీజియన్ చైర్మన్ పి లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికలు చేపట్టారు. అధ్యక్షుడిగా అబ్బాయి లింబాద్రి, కార్యదర్శిగా పెట్టిగాడి రాఘవేందర్, కోశాధికారిగా అంకం రాజేందర్, ఉపాధ్యక్షులుగా చెన్న రవీంద్రనాథ్ గుప్తా, పెట్టిగాడి శ్రీనివాస్, ఎల్‌సీఎఫ్ కో–ఆర్డినేటర్‌గా ఇరుమల శివలింగం, మార్కెటింగ్ చైర్మన్‌గా చింతల గంగదాస్, జీఎస్టీ కో–ఆర్డినేటర్‌గా దాసరి రాఘవేందర్, డైరెక్టర్లుగా డాక్టర్ డీఎల్‌ఎన్ స్వామి, రావి నేతాజి, గడ్డం రామకృష్ణారెడ్డి, షేక్ బాషా, డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, గర్దాస్ శంకర్, డాక్టర్ అంకం గణేశ్, డాక్టర్ కృష్ణమూర్తి పవార్, కె వెంకటేశ్, డాక్టర్ జమాల్‌పూర్ రాజశేఖర్ ఎన్నికయ్యారు.

కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌లో గౌడ కులస్తులను బహిష్కరణ చేసిన వీడీసీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ నాయకులు అదనపు కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహిపాల్, సుమన్, ప్రేమ్, రమేశ్, సుభాష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ హోమియో దినోత్సవం

నిజామాబాద్‌నాగారం: ప్రపంచ హోమియో దినోత్సవాన్ని జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. హోమియో పితామహుడు శామ్యూల్ హనీమాన్ చిత్రపటానికి వైద్యులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయుష్ జిల్లా ఇన్‌చార్జి జె గంగదాసు, డీపీఎం వందన తిరుపతి, న్యావానంది పురుషోత్తం, ఉమాప్రసాద్, నీరజ, భిక్షపతి, రమేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి పోరాడుదాం

నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వ విద్య బలోపేతానికి పోరాడుదామని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. నగరంలోని నాగారంలో ఉన్న డైట్ కళాశాలలో అంబేడ్కర్ జయంతి, జార్జిరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వీరి చిత్రపటాలకు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కర్క గణేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో ఉచిత వైద్య శిబిరం

డిచ్‌పల్లి: నిజామాబాద్ లోని శ్రీగురు రాఘవేంద్ర సన్‌రైజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ తరుణ్‌కుమార్, శివ చక్రవర్తి, పి శ్రీనివాస్, శశికళ, భీంరావు, జ్యోతి, నందిని, దీపిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.